RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

6 డిసెంబర్ 2022

మంగళవారం | మేడ్చల్
ఎడిటర్: ఎన్ సీ శేఖర్
సంపుటి : 5, సంచిక :277
వెల: 4 రూ/.
Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## దళితబంధు పథకానికి ప్రేరణ అంబేద్కరే



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఆధిపత్య ధోరణులకు, వివక్షకు తావివ్వకుండా.. సమస్త మానవులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో, పరస్పర గౌరవంతో పరోపకారం ఫరిడవిల్లేలా కలిసిమెలసి జీవించాలనే, వసుధైక కుటుంబ ధృక్పథాన్ని తన రాజ్యాంగం ద్వారా పౌర సమాజానికి అందించిన మహనీయుడు అంబేద్కర్ అని సీఎం కేసీఆర్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి (డిసెంబర్ 6) సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. తాను అనుభవించిన సామాజిక వివక్షను సవాల్ గా తీసుకుని విజయం సాధించి విశ్వమానవ సౌభ్రాతృత్వానికి దిక్సూచిగా నిలిచి, ప్రపంచ మేధావిగా ఎదిగిన అంబేద్కర్ జీవితం సదా ఆచరణీయమైనదని సీఎం అన్నారు. జీవిత పర్యంతం సామాజిక అసమానతల నిర్మూ లనకు పోరాడుతూనే, అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగాలనే దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్, భారతదేశ అస్తిత్వపు ప్రతీకగా సీఎం పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో

-మిగతా 2లో



## 10న రాష్ట్ర కేబినెట్ భేటీ... కీలకాంశాలపై చర్చ

హైదరాబాద్(శుభ తెలంగాణ): రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 10న జరగనుంది. సీఎం కేసీఆర్ అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు జరగనున్న ఈ సమావేశంలో పలు అంశాలపై కేబినెట్ చర్చించనుంది. ధాన్యం కొనుగోల్లు, రైతుబంధు నిధుల విడుదల, సొంత జాగలు ఉన్న బలహీన వర్గాలకు గృహ నిర్మాణం అంశం, దళిత బంధు అమలు సహా పలు అంశాలపై క్యాబినెట్ లో చర్చించనున్నారు. ఎన్నికలకు మరో ఏడాదే

-మిగతా 2లో

## బీజేపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

### కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలను సహించం
### దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీజేపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలని దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సూచించారు. సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. సోమవారం

-మిగతా 2లో

# సీబీఐ ఎఫ్ఐఆర్‌లో నా పేరులేదు

## నిందితుల జాబితాలోనూ లేదు
## నేడు కలుసుకోవటం వీలుకాదు

- ముందుస్తుగా కార్యక్రమాల ఖరారు
- 11, 12, 14 ,15 తేదీల్లో ఓకే
- చట్టాన్ని గౌరవించి సహకరిస్తా
- సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాకు సంబంధించి సీబీఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ లో తన పేరు ఎక్కడా లేదని, నిందితుల జాబితాలోనూ లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కేసులో క్లారిఫికేషన్ కోసం సీబీఐ ఇచ్చిన నోటీసులపై ఆమె స్పందించారు. సీబీఐకి కేంద్ర హోంశాఖ చేసిన ఫిర్యాదు కాపీ ఆధారంగా నమోదుచేసిన ఎఫ్ఐఆర్ కాపీని అందించాలని కోరుతూ ఇటీవల సీబీఐకి లేఖ రాయగా, అధికారులు స్పందిస్తూ ఈ-మెయిల్ ద్వారా సమా ధానం ఇచ్చారని.. ఎఫ్ఐఆర్ కాపీ వెబ్‌సైట్‌లో ఉన్నదని తెలిపారని వెల్లడించారు. సీబీఐ వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ఎఫ్ఐఆర్‌ని క్షుణ్ణంగా పరిశీలించానని, నిందితుల జాబితాను కూడా చూశానని పేర్కొన్నారు. ఎక్కడా తన పేరు లేని విషయాన్ని గుర్తించానని సోమవారం సీబీఐ అధికారి రాఘవేంద్ర వత్సకు లేఖరాశారు. ముందే ఖరారైన కార్యక్రమాల వల్ల మంగళవారం సీబీఐ అధికారులను కలుసుకోలేనని సమాచారం ఇచ్చారు. 11, 12, 14, 15 తేదీల్లో అనువైన ఏదైనా ఒక రోజు హైదరాబాద్‌లోని తన నివాసంలో సమావేశం కావడానికి అందుబాటులో ఉంటానని స్పష్టంచేశారు. త్వరగా తేదీని ఖరారు చేయాలని కోరారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని, ఆ కేసు దర్యాప్తునకు సహకరిస్తానని పునరుద్ఘాటించారు.

## బన్సీలాల్‌పేట మెట్ల బావి సందర్శనను ప్రారంభించిన కేటీఆర్

హైదరాబాద్(శుభ తెలంగాణ): సికింద్రాబాద్ బన్సీలాల్ పేటలోని మెట్ల బావిని పునరుద్ధరించడం సంతోషంగా ఉందని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో మెట్ల బావి సందర్శనను కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మెట్ల బావి శుభ్రం చెయ్యడానికి పని చేసిన సిబ్బందిని ఆయన అభినందించి.. సర్టిఫికెట్లు అందించారు. గత 13 నెలలుగా శ్రమించి ఈ మెట్ల బావిని బాగు చేశారని..అన్ని శాఖల సమన్వయంతో

-మిగతా 2లో



## గుజరాత్ లో ముగిసిన రెండో దశ పోలింగ్

- గుజరాత్ లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు
- డిసెంబరు 1న తొలి దశ పోలింగ్.. నిన్న రెండో దశ
- సాయంత్రం 5.30 గంటలకు 59 శాతం పోలింగ్
- డిసెంబరు 8న ఫలితాలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేటితో ముగిసింది. నేడు రెండో దశ ఎన్నికలు నిర్వహించారు. ఈ సాయంత్రం 5.30 గంటల సమయానికి 59 శాతం ఓటింగ్ నమోదైంది. రెండో దశలో భాగంగా 14 జిల్లాల వ్యాప్తంగా 93 నియోజకవర్గాల్లో పోలింగ్ చేపట్టారు.

గుజరాత్ అసెంబ్లీలో మొత్తం 182 స్థానాలు ఉన్న సంగతి తెలిసిందే. డిసెంబరు 1న జరిగిన తొలి దశ పోలింగ్ లో 89 స్థానాలకు ఓటింగ్ నిర్వహించారు. ఈ




రెండు దశలకు కలిపి డిసెంబరు 8న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. కాగా,

-మిగతా 2లో

## కృష్ణాజలాల్లో వాటా 50:50 ఉండాల్సిందే

- ప్రాజెక్టుల రూల్‌కర్వ్‌ను అంగీకరించం
- ఆర్ఎంసీ కన్వీనర్ ప్రకటనలు సత్యదూరం
- శ్రీశైలం ముమ్మాటికీ జలవిద్యుత్తు ప్రాజెక్టే
- విద్యుత్తులో 50:50 నిష్పత్తికి ఒప్పుకోం
- కేఆర్ఎంబీ చైర్మన్‌కు తెలంగాణ ఘాటు లేఖ



హైదరాబాద్(శుభ తెలంగాణ): శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నిర్వహణకు సీడబ్ల్యూసీ రూపొందించిన రూల్‌కర్వ్, ఆపరేషన్ ప్రొటోకాల్‌పై రిజర్వాయర్ మేనేజ్ మెంట్‌కమిటీ (ఆర్ఎంసీ) చేసిన సిఫారసులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని తెలంగాణ సర్కారు తేల్చిచెప్పింది. ఇరు రాష్ట్రాలు రూల్ కర్వ్‌కు అంగీకారం తెలిపాయని ఆర్ఎంసీ కన్వీనర్ ఏకపక్షంగా మీడియాకు తెలపడాన్ని తీవ్రంగా తప్పుబట్టింది.

-మిగతా 2లో




## ఢిల్లీలో ప్రధాని మోదీ అఖిలపక్ష సమావేశం...

- భారత్ కు జీ-20 అధ్యక్ష బాధ్యతలు
- వచ్చే ఏడాది భారత్ లో జీ-20 శిఖరాగ్ర సమావేశం
- నేడు సన్నాహక సదస్సు
- హాజరైన కేంద్ర మంత్రులు
- హాజరైన సీఎంలు, పార్టీల అధినేతలు

-మిగతా 2లో

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఈ ఏడాది జీ-20 అధ్యక్ష బాధ్యతలు భారత్ నిర్వహిస్తున్న నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో నేడు సన్నాహక సదస్సు ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన నిర్వహించిన ఈ అఖిలపక్ష సమావేశానికి కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్ సింగ్, ఎస్.జైశంకర్, వివిధ రాష్ట్రాల సీఎంలు, పార్టీల అధినేతలు హాజరయ్యారు. ఏపీ సీఎం జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తదితరులు హాజరయ్యారు. కాగా, జగన్, చంద్రబాబు ఒకే వరుసలో కూర్చున్నారు. 2023 సెప్టెంబరు 9, 10 తేదీల్లో జీ-20 దేశాల శిఖరాగ్ర సమావేశానికి భారత్ ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో,

## తెలంగాణను వైఎస్ కించపరచలేదా?



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన, అవమానించిన కుటుంబాలకు చెందిన వారు ఇప్పుడు ఇక్కడ పాదయాత్రలు చేయడం హాస్యాస్పదంగా ఉన్నదని ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎవరో వదిలిన బాణాలు ఇక్కడికొచ్చి.. తెలంగాణ కోసం ప్రాణత్యాగానికి

-మిగతా 2లో



## బలవంతపు మతమార్పిళ్లు రాజ్యాంగ విరుద్ధం

హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశంలో బలవంతపు మత మార్పిళ్ల అంశం చాలా తీవ్రమైన విషయమని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. బలవంతపు మతమార్పిళ్లు రాజ్యాంగానికి విరుద్ధం

-మిగతా 2లో

## నిరుద్యోగంలో తెలంగాణ తొలిస్థానంలో ఉంది



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి నోటి మాటలేనా అని మంత్రి కేటీఆర్‌ను వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్షా 91వేల 126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. ప్రభుత్వ శాఖల్లో 39శాతం ఉద్యోగులే లేరని పీఆర్సీ కమిటీ చెప్పలేదా అని అడిగారు. గడిచిన 8 ఏండ్లలో 35లక్షల మంది

-మిగతా 2లో

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
6 డిసెంబర్ 2022
www.subhatelangana.in


# నిరుద్యోగంలో తెలంగాణ తొలిస్థానంలో ఉంది

-మొదటి పేజి తరువాయి

నిరుద్యోగులున్నట్లు టీఎస్పీఎస్సీ లెక్కలే చెప్తున్నాయని ట్వీట్ చేశారు.
సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం నిరుద్యోగంలో తెలంగాణ దక్షిణ భారతదేశంలోనే తొలిస్థానంలో ఉందని షర్మిల అన్నారు. "వినేటోడు ఎర్రిపప్ప ఐతే చెప్పేటోడు ఎర్రిమాటలు ఎన్నైనా చెప్తాడట. 80వేల పుస్తకాలు చదివిన మీ నాన్నకు, ఇలాంటి కబుర్లు చెప్పే నీకు సర్కార్ కొలువు ఇయ్యడం అంటే తెలుసా.. పని చేస్తునోళ్లను పర్మినెంట్ చేసి, కొత్త ఉద్యోగం అంటారా అని ట్వీట్ చేశారు. 2014 నుంచి ప్రభుత్వం ఇచ్చిన కొలువుల్లో కొత్త నౌకర్లెన్నని షర్మిల ప్రశ్నించారు. హామీల కంటే ఎక్కువే ఇచ్చినం అని చెప్పే పాలకుల డ్రామాలకు ఆస్కార్ అవార్డ్ ఇచ్చినా తక్కువేనన్నారు. మొదటిసారి 70వేలు, రెండోసారి 30వేల నోటిఫికేషన్లు ఇచ్చి, మొత్తం లక్ష ఉద్యోగాలు దాటముందే 2.25లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని పచ్చి అబద్దాలు చెప్తున్నారంటూ మండిపడ్డారు.

# దళితబంధు పథకానికి ప్రేరణ అంబేద్కరే

-మొదటి పేజి తరువాయి

జీవించాలనే అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం సకల జనుల సాధికారత దిశగా కృషి చేస్తుందన్నారు. తర తరాలుగా సామాజిక ఆర్థిక వివక్షకు గురవుతున్న ఎస్సీ కులాల అభ్యున్నతికి కనీవినీ ఎరుగని రీతిలో అమలు చేస్తున్న 'దళితబంధు' పథకానికి ప్రేరణ, స్ఫూర్తి అంబేద్కర్ మహాశయుడేనని తెలిపారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటుకు కారణమైన అంబేద్కర్ మూర్తిమత్వాన్ని విశ్వానికి చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని పేర్కొన్నారు. తెలంగాణ కొత్త సచివాలయానికి " డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం" అని పేరు పెట్టుకున్నామన్నారు. దేశంలోనే అతిపెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ లో ప్రతిష్టిస్తున్నట్లు సీఎం తెలిపారు. అంబేద్కర్ ఆశయాలు, విలువలను అనుసరిస్తూ, దళిత బహుజన పేద వర్గాల అభ్యున్నతికి పాటుపడటమే ఆ మహానుభావునికి మనమిచ్చే అసలైన నివాళి అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. అదే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తున్నదన్నారు.

# బీజేపీ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

-మొదటి పేజి తరువాయి

ఆయన నిర్మల్‌లో మీడియాతో మాట్లాడారు. నలభై ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్నామని, ఏనాడూ వ్యక్తిగత దూషణలకు దిగలేదన్నారు. కానీ బీజేపీ నేతలు నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం అనే కనీస గౌరవం కూడా లేకుండా వ్యక్తిగత దూషణలకు దిగుతున్న బండి సంజయ్ తీరుపై రాష్ట్ర ప్రజలు అసహించుకుంటున్నారని తెలిపారు. ఆదివారం నిర్మల్‌లో జరిగిన బీజేపీ సభలో సీఎం కేసీఆర్‌తోపాటు ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణకు బీజేపీ ఏం చేసిందో చెప్పే ధైర్యం ఆ పార్టీ నాయకులకు ఉన్నదా అని మంత్రి ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో చేస్తున్న పాదయాత్రలో బూతు పురాణం తప్ప ప్రజలకు పనికి వచ్చే ఒక్క విషయమైనా మాట్లాడారా? అని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రశ్నించారు.

# ఎఫ్ఐఆర్‌లో పేరు లేకున్నా విచారణకు సహకరించాల్సిందే : రచనా రెడ్డి



సీబీఐ ఎఫ్ఐఆర్‌లో తన పేరులేదన్న కారణంతో ఎమ్మెల్యే కవిత విచారణకు హాజరుకానని చెప్పడం సరికాదని అడ్వొకేట్ రచనా రెడ్డి అన్నారు. ఎఫ్ఐఆర్ లో పేరులేదని విచారణకు రాననడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అసలు కవిత ఎవరి సలహా మేరకు సీబీఐకు లేఖ రాశారో అర్థం కావడంలేదని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. సీబీఐ కవితకు 160 సీఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చిందని, ఆ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చేందుకు ఎఫ్ఐఆర్?లో పేరు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. నేరానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారిని సెక్షన్ 160 కింద ప్రశ్నించే అవకాశముందని రచనా రెడ్డి చెప్పారు. సీబీఐ ఎమ్మెల్సీ కవితను సాక్షిగా విచారణకు పిలిచిందే తప్ప ఎఫ్ఐఆర్ లో పేరుందని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు. సీఆర్పీసీ 160 కింద నోటీసు జారీ చేసినప్పుడు కచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుందని రచనా రెడ్డి చెప్పారు. విచారణ అనంతరం ఆమె పేరును నిందితుల జాబితాలో చేర్చాలా వద్ద అన్న నిర్ణయం సీబీఐ తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఒకవేళ ఎఫ్ఐఆర్?లో కవిత పేరుంటే 160 బదులుగా 41ఏ సీఆర్పీసీ నోటీసులు ఇచ్చే వారిని అన్నారు. నిందితులు, అనుమానితులకు మాత్రమే 41ఏ నోటీసులు ఇస్తారని చెప్పారు. నోటీసులు అందుకున్న వారు ఒకసారి విచారణకు గైర్హాజరైతే మరోసారి అవకాశమిస్తారని, అప్పుడు కూడా రాకపోతే సీబీఐ తదుపరి నిర్ణయం తీసుకుంటుందని రచనా రెడ్డి స్పష్టం చేశారు.

# ఫిలింనగర్ లో వ్యక్తి అనుమానాస్పద మృతి..

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధి ఫిలిం నగర్ లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందాడు. మహాత్మా గాంధీ నగర్ బస్తీలో భవనం మీద నుంచి కింద పడిన రామస్వామి అనే వ్యక్తి మృతిచెందారు. భార్యతో మద్యం మత్తులో గొడవ పడి కింద పడ్డాడా ? లేక భార్య తోసేయడంతో కింద పడ్డాడా ? అనేది తెలియాల్సి ఉంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీ తరలించారు. బంజారాహిల్స్ పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కృష్ణాజలాల్లో వాటా 50:50 ఉండాల్సిందే

-మొదటి పేజి తరువాయి

ఇందుకు నిరసనగా సోమవారం జరిగిన ఆర్ఎంసీ సమావేశాన్ని బహిష్కరిం చింది. శ్రీశైలం ప్రాజెక్టు ముమ్మాటికీ జలవిద్యుత్తు ఉత్పత్తి ప్రాజెక్టేనని పునరుద్ఘాటించింది.
విద్యుత్తు ఉత్పత్తి, క్యారీ ఓవర్, వరదజలాల మళ్లింపు తదితర అంశాలపై మొదటి నుంచీ వినిపిస్తున్న వాదనలకే తెలంగాణ ఇప్పటికీ కట్టుబడి ఉన్నదని స్పష్టం చేసింది. ఈ మేరకు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)కు తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ సోమవారం ఘాటైన లేఖ రాశారు. ఈ నెల 3న జరిగిన ఆర్ఎంసీ సమావేశంలో రూపొందించిన ముసాయిదా సిఫారసులను తెలంగాణ, ఏపీ మధ్య జరిగిన ఒప్పందంగా చిత్రీకరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.
ముఖ్యంగా ఆర్ఎంసీ కన్వీనర్ ఉద్దేశపూర్వకంగా మీడియాకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని అభ్యంతరం వ్యక్తంచేశారు. మెంబర్ కన్వీనర్ ప్రకటనలు 'సత్యదూరం, అభ్యంతరకరం' అని స్పష్టం చేశారు. ప్రతిపాదిత ముసాయిదాలోని ఏ ఒక్క అంశానికీ తెలంగాణ ఆమోదం తెలుపలేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో ముసాయిదా సిఫారసులను నిలుపుదల చేయాలని, వాస్తవాలపై మెంబర్ కన్వీనర్ మీడియాకు ఒక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

**శ్రీశైలం ముమ్మాటికీ జలవిద్యుత్తు ప్రాజెక్టే**

శ్రీశైలం ప్రాజెక్టులో ఉత్పత్తి చేసిన విద్యుత్తును ఇరు రాష్ట్రాలు 50:50 నిష్పత్తిలో పంచుకోవాలని ఆర్ఎంసీ ప్రతిపాదించడాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకించింది. శ్రీశైలం ప్రాజెక్టును జలవిద్యుత్తు ఉత్పత్తి కోసమే నిర్మించారని, ఇదే విషయాన్ని బచావత్ ట్రిబ్యునల్ సైతం స్పష్టం చేసిందని గుర్తుచేసింది. ఉత్పత్తి చేసిన విద్యుత్తును 50:50 నిష్పత్తిలో పంచుకోవాలనే ప్రతిపాదనకు తాము ఒప్పుకోబోమని, కానీ తాము ఒప్పుకున్నట్టుగా వక్రీకరిస్తున్నారని తెలిపింది.

**34 టీఎంసీల అంశాన్ని ఎలా విస్మరిస్తారు..?**

ట్రిబ్యునల్ అవార్డులకు అనుగుణంగా మాత్రమే ప్రాజెక్టుల రూల్ కర్వ్ ఉండాలని, అందుకు విరుద్ధంగా రూపొందించేవి ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని తెలంగాణ స్పష్టం చేసింది. కానీ సీడబ్ల్యూసీ అందుకు విరుద్ధంగా రూల్‌కర్వ్‌ను ప్రతిపాదించి తెలంగాణకు ద్రోహం తలపెట్టిందని మండిపడింది. బచావత్ ట్రిబ్యునల్ శ్రీశైలం రిజర్వాయర్ ఎండీడీఎల్‌పై ఎలాంటి ఆంక్షలు విధించలేదని గుర్తుచేసింది. శ్రీశైలం నుంచి 34 టీఎంసీలను మాత్రమే వినియోగించుకొనేందుకు ఏపీకి అనుమతివ్వాలని ఆది నుంచీ డిమాండ్ చేస్తున్నామని, కేఆర్ఎంబీ, ఆర్ఎంసీకి అనేకసార్లు విన్నవించామని గుర్తుచేసింది. అయినప్పటికీ ఆ విషయాన్ని విస్మరించి, తెలంగాణ 66:34 నిష్పత్తికి ఒప్పుకున్నట్టు ప్రచారం చేయడం తగదని ఆక్షేపించింది.

**ప్రతి నీటి చుక్కనూ లెక్కించాల్సిందే**

మిగులు జలాల నిర్ధారణపైనా తెలంగాణ తన వాదనలను మరోసారి స్పష్టం చేసింది. ప్రాజెక్టులన్నీ నిండిన తరువాత వృథాగా దిగువకు పోకుండా మళ్లించుకునే మిగులు జలాలను లెక్కించవద్దనే ప్రతిపాదనలను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. కృష్ణా నుంచి మళ్లించుకునే ప్రతి నీటి చుక్కనూ లెక్కించాల్సిందేనని విస్పష్టంగా తేల్చి చెప్పింది. నీటిని మళ్లించుకునే, నిల్వ చేసుకునే సామర్థ్యం ఏపీకి చాలా ఎక్కువగా ఉందని వివరించింది. ఈ నేపథ్యంలో స్పిల్ ఓవర్ సమయంలో మళ్లించిన నీటిని కూడా ఏపీ వాటా కింద లెకించాలని, లేకుంటే మళ్లీ ఉమ్మడి స్టోరేజీల నుంచి నీటిని కోరుతూ అధిక మొత్తంలో కృష్ణా జలాలను వినియోగించుకునే అవకాశమున్నదని తెలంగాణ స్పష్టం చేసింది. కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలోనే వినియోగించుకుంటామని తెలంగాణ మరోసారి పునరుద్ఘాటించింది. ఇదే విషయాన్ని కేఆర్ఎంబీ 16వ సమావేశంలో స్పష్టంగా తెలియజేశామని గుర్తుచేసింది. అయినప్పటికీ కేఆర్ఎంబీ గతంలో మాదిరిగా 66:34 నిష్పత్తిలోనే వినియోగించుకోవాలని నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ తప్పుబట్టింది. కృష్ణా బోర్డుకు అలాంటి అధికారాలు లేవని, కేవలం ఇరు రాష్ట్రాలు ఆమోదించిన వాటిపైనే కేఆర్ఎంబీ నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

**సంతకం చేసిన ఏపీ..**

ఇదిలా ఉండగా ఆర్ఎంసీ రూపొందించిన ముసాయిదా సిఫారసులపై ఏపీ ప్రభుత్వం సంతకం చేసింది. తెలంగాణ వాదనలకు పూర్తి విరుద్ధంగా ఆర్ఎంసీ తన నివేదికను రూపొందించింది. ఇదే విషయమై శనివారం కొనసాగిన సమావేశంలో ఇరు రాష్ట్రాలు పలు అభ్యంతరాలను వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో ఆయా అంశాలపై మరోసారి చర్చించేందుకు సమావేశాన్ని ఆర్ఎంసీ సోమవారానికి వాయి దా వేసింది. అయితే ఏకాభిప్రాయం కుదరకముందే ఆర్ ఎంసీ కన్వీనర్ రవికుమార్ పిట్లాళ్లె మీడియా సమావేశం ఏర్పాటు చేసి శ్రీశైలం ఆపరేషన్ ప్రొటోకాల్ కొలిక్కి వచ్చిం దని, ఇరు రాష్ట్రాలు అంగీకరించాయని ఏకపక్షంగా ప్రకటిం చారు. ఈ నేపథ్యంలో ఆర్ఎంసీ తీరును తప్పుబడుతూ తెలంగాణ రాష్ట్రం సోమవారం నాటి సమావేశానికి హాజరుకాలేదు. అయితే ఏపీ మాత్రం సమావేశానికి హాజరుకావడంతోపాటు, ఆర్ఎంసీ నివేదికపై సంతకం చేసింది.

# గుజరాత్ లో ముగిసిన రెండో దశ పోలింగ్

-మొదటి పేజి తరువాయి

రెండో దశ పోలింగ్ లో ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఓటు హక్కు వినియోగించుకున్నారు. అంతేకాదు, పలువురు ప్రముఖుల భవితవ్యం ఈ రెండో దశ పోలింగ్ నిర్ణయించనుంది. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ (ఘట్లోడియా), పాటిదార్ ఉద్యమకారుడు హార్దిక్ పటేల్ (విరామ్ గమ్), ఓబీసీ నేత అల్పేష్ ఠాకూర్ (గాంధీ నగర్ సౌత్), జిగ్నేశ్ మేవానీ (వడ్గామ్) తదితరుల నియోజకవర్గాలకు నేడు పోలింగ్ జరిగింది.
గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో, ఇప్పుడు అందరి చూపులు ఎగ్జిట్ పోల్స్ పై పడ్డాయి.

# బన్సీలాల్‌పేట మెట్ల బావి సందర్శనను ప్రారంభించిన కేటీఆర్

-మొదటి పేజి తరువాయి

ఈ అద్భుతం సాధ్యమైందన్నారు. నగరంలో మరో 43 పాత బావులు ఉన్నాయని..వాటిని కుడా పునరుద్ధరించాలని మంత్రి కేటీఆర్ సూచించారు. మెట్లబావి నుంచి 3900 మెట్రిక్ టన్నుల చెత్త బయటికి తీశామన్నారు. 863 ట్రిప్ లు ద్వారా చెత్తను తరలించామని తెలిపారు. 10 కోట్ల రూపాయలు దీనికి ఖర్చైందన్నారు. హైదరాబాద్ కు యునెస్కో గుర్తింపు తీసుకొస్తమని తెలిపారు. పురాతన ఆస్తులను పునరుద్ధరించడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నామన్నట్లు తెలిపారు. స్టానికులు ఈ మెట్ల బావిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

మెట్ల బావిని ప్రభుత్వం అద్భుతంగా తీర్చిదిద్దిందని, స్థానికులు అందరూ దాన్ని కాపాడుకోవాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. రాబోయే రోజుల్లో మెట్ల బావి అంతర్జాతీయ టూరిజం స్పాట్ గా మారుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో హైదరాబాద్ ను డెవలప్ చేస్తున్నాం..కేటీఆర్ నాయకత్వంలో అన్ని విధాలుగా డెవలప్మెంట్ జరుగుతున్నాయని అన్నారు. స్టెప్ వల్ ను పునరుద్ధరణ అవ్వడంతో గ్రౌండ్ వాటర్ పెరుగుతుందన్నారు. పొద్దున లేస్తె కార్మికులకు దండలు పెట్టాలి అని ముఖ్య మంత్రి చెప్తారు..కార్మికుల వల్లె ఈ మెట్ల బావి అద్భుతంగా తయ్యరైందని మంత్రి తలసాని వ్యాఖ్యనించారు.

# బలవంతపు మతమార్పిళ్లు రాజ్యాంగ విరుద్ధం

-మొదటి పేజి తరువాయి

అని స్పష్టం చేసింది. న్యాయవాది అశ్వనీకుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. బెదిరింపులు, భయాందోళనలకు గురిచేయడం, కానుకల పేరిట ప్రలోభాలకు గురిచేయడం, ఆర్థిక లబ్ది కలిగించడం వంటి కారణాలతో అక్రమ మతమార్పిళ్లకు పాల్పడుతున్నారని, కఠినచర్యలతో వాటికి అడ్డుకట్ట వేసేలా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని న్యాయవాది అశ్వనీకుమార్ సుప్రీంకోర్టును కోరారు. ఈ పిటిషన్ పై విచారణ సందర్భంగా కేంద్రం తన వాదనలు వినిపించింది. అవాంఛనీయ మార్గాల్లో మత మార్పిళ్లకు పాల్పడుతున్న ఘటనపై రాష్ట్రాల నుంచి సమాచారం సేకరిస్తున్నామని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై సమగ్ర సమాచారం అందించడానికి మరికాస్త సమయం కావాలని కోరారు. ఓ వారం గడువిస్తే పూర్తి సమాచారం సేకరిస్తామని మెహతా వెల్లడించారు.
దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ, "సాంకేతిక పరమైన అంశాల లోతుల్లోకి వెళ్లాల్సిన పనిలేదు. దీనికి ఒక పరిష్కారం కనుగొనాలన్నదే మా ఉద్దేశం... మేం ఇక్కడున్నది అందుకే. ఎవరైనా ప్రజలకు దాతృత్వ సేవలు అందిస్తుంటే దాన్ని స్వాగతించాలి. కానీ దాని వెనుక ఏదైనా ఉద్దేశం అంటే దాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. బలవంతపు మతమార్పిడి అనేది కొట్టిపారేయలేని అంశం. ఏదేమైనా ఇది రాజ్యాంగ వ్యతిరేకం కాబట్టి చాలా తీవ్రమైన అంశంగా భావిస్తున్నాం. భారత్ లో నివసించే ప్రతి ఒక్కరూ దేశ సంస్కృతికి అనుగుణంగా నడుచుకోవాల్సిందే" అంటూ జస్టిస్ ఎమ్మార్ షా, జస్టిస్ సీటీ రవిశంకర్ ధర్మాసనం పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను డిసెంబరు 12కి వాయిదా వేసింది.

# ఢిల్లీలో ప్రధాని మోదీ అఖిలపక్ష సమావేశం...

-మొదటి పేజి తరువాయి

ఆ సమావేశం అజెండాపై నేడు చర్చించారు. ఇతర దేశాలకు భారత్ అందించాల్సిన సందేశం, వివిధ దేశాలతో చర్చల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఈ సమావేశంలో అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

# తెలంగాణను వైఎస్ కించపరచలేదా?

-మొదటి పేజి తరువాయి

సిద్ధపడిన సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేయడం బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెలంగాణ ఉద్యమాన్ని, నాయకులను ఎంత హేళనచేసి మాట్లాడారో ప్రజలు మర్చిపోలేదని చెప్పారు. సోమవా రం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో రూ.12.50 కోట్లతో నిర్మించనున్న మాతాశిశు ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం, ఫైర్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు శిఖండి రాజకీయాలు చేస్తున్నాయని, వీటిని ప్రజలు నమ్మొద్దని కోరారు. 11 రోజులు అన్నం ముద్ద ముట్టకుండా ప్రాణాలు ఇచ్చేందుకు సిద్ధపడి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు ఈ రాష్ట్రంపై ప్రేమ ఉంటుంది గానీ, గుజరాత్‌కు చెందిన నరేంద్రమోదీకి, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన రెండు కండ్ల సిద్ధాంతానికి, ఎవరో వదిలిన బాణాలకు ప్రేమ ఉంటుందా? అనేది ప్రజలు గమనించాలని సూచించారు. బీజేపీ లాంటి ఎన్ని రాజకీయ పార్టీలు అడ్డొచ్చినా త్వరలోనే గౌరవెల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.
తెలంగాణ రాకముందు మూడు డయాలసిస్ సెంటర్లు మాత్రమే ఉండేవని, ఒకటి వరంగల్‌లో ఉంటే రెండు హైదరాబాద్‌లో ఉండేవన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక 102 డయాలసిస్ సెంటర్లు కిడ్నీ రోగులకు వైద్య చికిత్సలు అందిస్తున్నాయని చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పాల్గొన్నారు.

# 10న రాష్ట్ర కేబినెట్ భేటీ... కీలకాంశాలపై చర్చ

-మొదటి పేజి తరువాయి

గడువు ఉండడంతో అన్ని వర్గాలకు చేరువయ్యే అంశాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.
సీబీఐ, ఈడీ, ఐటీ కేసులపై విపక్షాలతో కలిసి ఆందోళనలు మరోవైపు ఎల్లుండి ప్రారంభంకానున్న పార్లమెంట్ సమావేశాలకు హాజరుకావాలని టీఆర్ఎస్ నిర్ణయించింది. ప్రతిపక్షాలు చేసే ధర్నాలకు అంశాల వారీగా మద్దతివ్వనుంది. సీబీఐ, ఈడీ, ఐటీ సోదాలు, కేసులపై విపక్షాలతో కలిసి ఆందోళనలు నిర్వహించనుంది. పరిస్థితులను బట్టి అప్పటికప్పుడు వ్యూహ రచన చేయాలని టీఆర్ఎస్ నిర్ణయించింది.

# అనోన్య దాంపత్యానికి చిరునామా 'టీజేఆర్'



## నేడు ఘనంగా 25వ వివాహ వార్షికోత్సవం

## రాజకీయ నేతలు, ప్రముఖుల నుంచి శుభాకాంక్షల వెల్లువ

**(హైదరాబాద్ /శుభ తెలంగాణ)** మూడుముళ్ల బంధంతో ఒక్కటైన భార్యాభర్తల మధ్య అన్యోన్యత కలకాలం ఉండాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారు. అభిప్రాయాలు, అభిరుచులు ఇద్దరూ పంచుకుంటూ చిలకా గోరింకల్లా కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షిస్తారు. ఇలాంటి అన్యోన్య దాంపత్యానికి చిరునామాగా, సరైన నిర్వచనంగా నిలుస్తున్నారు టీఏజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్‌రావు, ధామిని దంపతులు. ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినా అక్షర యోధుడిగా, మానవతామూర్తిగా ఎంతోమందికి సేవలందిస్తున్న టీజేఆర్ దంపతుల 25వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖులు, రాజకీయ నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ దంపతులు గోల్డెన్, డైమండ్ జుబ్లీ వార్షికోత్సవాలు కూడా జరుపుకోవాలని ఆకాంక్షించారు.సహజంగా ఇద్దరిలో ఎవరో ఒకరు దాన గుణం కలిగివుంటారనీ, కానీ టీజేఆర్ దంపతులిద్దరూ పెద్ద చేయిగలవారని, అందుకే వారిని ప్రతి ఒక్క కుటుంబం ఆదర్శంగా తీసుకోవాలని పలువురు అభిప్రాయం వెలిబుచ్చారు.

ప్రముఖుల విషెష్..

సిల్వర్ జుబ్లీ వార్షికోత్సవం సందర్భంగా జితేందర్‌రావు దంపతులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ సురభీ వాణిదేవి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, డాక్టర్ సముద్రాల వేణుగోపాల చారి, బీసీ వెల్ఫేర్ చైర్మన్ వకుళాభరణం, బీజేపీ అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్, టఫ్ ప్రెసిడెంట్ గాల కుమారస్వామి, సుధాకిరణ్, డాక్టర్ టీఆర్‌కే రావు డైరెక్టర్ అఫ్ కమర్షియల్ టీస్ జెన్ కో డాక్టర్ టివి రామారావు రిటైర్డ్ జేడీ పశుసంవర్ధ శాఖ మాజీ ప్రధాని పీవీ తనయుడు పీవీ ప్రభాకర్‌రావు దంపతులు చింతపల్లి పురుషోత్తం దంపతులతో,పాటు సినీ రంగ ప్రముఖులు పవన్ కుమార్, గోపి, ఎస్‌వి కృష్ణారెడ్డి, బాలాజీ, అలీ, న్యాయమూర్తులు, న్యాయవాదులు, జర్నలిస్టులు, పోలీసులు, పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడాకారులు, టీఏజెఎఫ్ బృందం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# డివిజన్ లో అభివృద్ధి పనుల పర్యవేక్షణ..

## కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి...

**(ఎ.ఎస్.రావు నగర్/శుభ తెలంగాణ)**

ఉప్పల్ నియోజకవర్గం డాక్టర్ ఎ.ఎస్.రావు నగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డి, టి పి సి సి కార్యదర్శి కాప్రా సర్కిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఏ.ఈ తిరుమలయ్య తో కలిసి సోమవారం డివిజన్ లోని అరుల్ కాలనీ హై టెన్షన్ రోడ్డులో జరుగుతున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ అభివృద్ధి పనులను పరియవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అరుల్ కాలనీ హై టెన్షన్ రోడ్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఔట్లెట్ సక్రమంగా లేనందున రోజుల తరబడి మురుగునీరు నిలిచి ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.గత జిహెచ్ఎంసి ఎన్నికలలో చేసిన వాగ్దానాల మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపడుతున్నామన్నారు.కాంక్రీట్ మెటెరియల్, సిమెంట్ పైపుల నాన్యత పరిమాణాలును పర్యవేక్షించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు మధుకర్ రెడ్డి, నాని, నాను, తదితరులు పాల్గొన్నారు.



## సొంత స్థలంలో ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలిబిసిఐటియు

**మహబూబాబాద్ జిల్లా :** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ కూడలి వద్ద సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో సొంత స్థలంలో డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కోసం ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్తో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ పేదోడి సొంతింటి కల కలగానే మిగిలేనా? , సొంత స్థలంలో ఇంటి నిర్మాణంపై పూటకో మాట చెబుతున్న కేసీఆర్. ఇల్లు అంటే ఇట్లా ఉండాలి అని కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని, ఎన్నికలకు ముందు డబల్ బెడ్ రూమ్ అని ,తర్వాత ఐదు లక్షలని, నిన్న 3 లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తామని చెప్పడం వారి చేతగాని పనితనానికి నిదర్శనమని వారు ఎద్దేవా చేశారు. కట్టిస్తే డబుల్ బెడ్ రూమ్ లేదా కనీసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. 15 రోజుల్లో విధివిధానాలను ప్రకటిస్తున్నారు కాబట్టి మరొకసారి ఇంటి నిర్మాణం పై పెరిగిన ధరలకు అనుగుణంగా ఆలోచన చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ముత్తి లింగమ్మ, లక్ష్మి, సత్యవతి, పద్మ ,సూర్యనారాయణ, తాజుద్దీన్ ,వెంకట్, నరేష్, పుల్లమ్మ, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి మహా దివ్య పడిపూజ

- మచ్చ సోమయ్య, గడల యాకయ్య, గుండా వీరన్న ఆధ్వర్యంలో మహా దివ్య పడిపూజ
- శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా దివ్య పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొర్రూర్ :** రాయపర్తి మండలం, కిస్టాపూరం, వి. ఆర్ గార్డెన్స్ లో జరిగిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి అభిషేకం చేసి, కలశం నెత్తిన ఎత్తుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు.

**కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి మాటలు....**

- ఈరోజు మంచి శుభం జరుగుతుంది.
- భక్తి శ్రద్ధలతో చేస్తే ఎదైనా సాధ్యం. మంచి ఫలితాలు వస్తాయి.
- మీ దీక్షని కొనసాగించాలి. 40 రోజులకు పరిమితం చెయ్యొద్దు.
- పాపాలు చేసిన వాడి ఫలితాలు తాత్కాలికం.
- మనం మంచి చేస్తే ఫలితము మనకు దక్కకున్నా.. మన పిల్లలకు దక్కుతుంది.
- సుమారు 40 ఏళ్ల నుంచి పడి పూజ చేస్తున్నా.
- తొర్రూరు లో 14వ తేదీన పెద్ద ఎత్తున జరుగుతుంది అందరూ పాల్గొనాలి.

# అఖిల భారత మహాసభల కు ఆర్థిక సహాయం....



**(కాప్రా /శుభ తెలంగాణ)**

ఎన్ పి ఆర్ డి అఖిల భారత మహాసభల జయప్రదం కోసం సీఐటీయూ మేడ్చల్ జిల్లా కమిటీ ఆర్థిక సహాయం ను సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య ద్వారా 23200 రూపాయలు ఎన్ పి ఆర్ డి రాష్ట్ర అధ్యక్షులు కె. వెంకట్ కు సోమవారం కమలనగర్ కార్యాలయంలో అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జే చంద్రశేఖర్, శ్రీను వాసు, ఉన్ని కృష్ణ పాల్గొన్నారు. అలాగే సీఐటీయూ, ఎన్ పి ఆర్ డి మేడ్చల్ జిల్లా కమిటీ కి రాష్ట్ర కమిటీ తరుపున ధన్యవాదములు తెలిపారు.

# రైతులకు ఇచ్చినహామీలు నెరవేర్చాలి

## టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు రైతన్నలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ర్యాలీగా బయలుదేరుతు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంచాల జడ్పీటీసీ నిత్యా ,ఎమ్ ఎన్ ఆర్ యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు టేకుల కమలాకర్ రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దామోదర్ రాజనర్సింహ జన్మదిన వేడుకలు



పుల్కల్ మండల కేంద్రంలో మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గా రెడ్డి గారు యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉదయ్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్, మండల సీనియర్ నాయకులు లక్ష్మా రెడ్డి,రామచంద్ర రెడ్డి, సుధాకర్ రెడ్డి, గోవర్ధన్, బొయిని శ్రీనివాస్, తలారి అంజయ్య, ఎంపీటీసీ దుర్గయ్య, యువజన నాయకులు సాజిద్,ప్రశాంత్,విఠల్,భాస్కర్, టి.నాగేష్,గణపతి,సుధాకర్, CDR నాయకులు విక్రమ్, కర్నాకర్, ప్రభు గౌడ్,కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వేవా రాష్ట్ర, జిల్లా , డివిజన్ ల బాడీ ఎన్నిక



**తొర్రూరు :** ఈ రోజు "వేవా మహబూబాబాద్ జిల్లా సర్వ సభ్య సమావేశానికి హాజరై విజయవంతం చేసిన రాష్ట్ర, జిల్లా, తొర్రూరు, మహబుబాబాద్ డివిజన్ ల భాధ్యులకు హాజరైన విశ్వకర్మ బంధువులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు .

ఈ రోజు సమావేశ తీర్మానాలు

మహబుబాద్ జిల్లా నుండి రాష్ట్ర శాఖ ప్రతినిదులు గా. శ్రీ లివలబోజు సుధాకర్, శ్రీ మోత్కూరి నర్సింహారావు గారిని ఎంపిక

లిరాచకొండ యాకాబ్రాచారి అధ్యక్షులు, శ్రీరామెజు రామారావు ప్రధాన కార్యదర్శి గా %ూ% రామాచారి కోశాధికారి గా మహాబుబాద్ డివిజన్ కార్యవర్గం ఎన్నిక

తొర్రూరు డివిజన్ అధ్యక్షులుగా మహేశ్వరం కృష్ణారావు ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్ కోశాధికారి బోగోజు సురేష్ గౌరవ అధ్యక్షులుగా బోగోజు భద్రయ్య ఉపాధ్యక్షులుగా సుత్తోజు వెంకన్న సహాయ కార్యదర్శిగా కాయితోజు శ్రీనివాస్ ప్రచార కార్యదర్శిగా దుర్యోధన నాగేశ్వరరావు మహిళా కార్యదర్శి పోలోజు శ్రీలత ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# మహబూబాబాద్ సీఎం పర్యటనపై సమీక్ష

- సీఎం సభను విజయవంతం చేయాలి
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొర్రూర్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు త్వరలో మహబూబాబాద్ జిల్లాలో పర్యటించి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం, టి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం

ప్రారంభం చేయనున్న సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు, రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్ గారితో కలిసి ఏర్పాట్లపై మహబూబాబాద్ లోని మంత్రి సత్యవతి రాథోడ్ నూతన నివాసంలో సమీక్ష చేశారు.

నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం, తెలంగాణ రాష్ట్ర సమితి జిల్లా పార్టీ కార్యాలయం, మెడికల్ కాలేజీ పనుల పురోగతి, ఏర్పాట్లపై చర్చించారు.

మహబూబాబాద్ లో నిర్వహించి సీఎం కేసిఆర్ గారి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్ గారు తన నూతన నివాసంలో ఈరోజు శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ కళ్యాణం నిర్వహించగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమీక్షలో మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ కుమారి బిందు, ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, తాత మధు, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, తాటికొండ రాజయ్య, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్, కురవి జెడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, టి.ఆర్.ఎస్ నాయకులు శ్రీరంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, గోవింద్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ శ్రీమతి అభిలాష అభినవ్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ తదితరులు ఉన్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
మంగళవారం | మేడ్చల్
6 డిసెంబర్ 2022
www.subhatelangana.in


## దళితులనుకులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- దళిత నాయకుల ఆధ్వర్యంలో నిరసన
- దళితులను అవమానించిన, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**తోరూర్ :** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక గణేష్ వైన్స్ లో వాటర్ మరియు కూల్ డ్రింక్స్ అమ్ముకుంటున్న దొంగరి సోమయ్య అతని కుమారుడైన దొంగరి ఉపేందర్ వాటర్ కొనేందుకు వచ్చిన మంగళపల్లి రవి మంగళపల్లి మురళిలతో వాగ్వాదానికి దిగి కులం పేరుతో దూషిస్తూ నానా బూతులు తిడుతూ పక్కనే ఉన్న ఇనుప గంటెతో మురళి తలపై కొట్టడంతో తీవ్ర గాయాలైన సందర్భంగా సోమవారం పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం చౌరస్తాలో , గాంధీ చౌరస్తాలో వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపడం జరిగింది. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కులం పేరుతో దూషించి దాడి చేసిన దొంగరి సోమయ్య అతని కుమారుడైన దొంగరి ఉపేందర్ ల్లనుతక్షణమే అరెస్టు చేసి వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలిపారు. దొంగరి ఉపేందర్, అతను తండ్రి అయిన దొంగరి సోమయ్య ఇద్దరు కలిసి కులం పేరుతో దూషించి అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరిచినరు. వీరు రాజకీయ పార్టీలో ఉన్నత పదవులు పొందుతూ చిన్న పెద్ద అని తేడా లేకుండా నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతూ వివిధ కార్మిక యూనియన్లలో గౌరవమైన పదవులు పొందుతూ ఇలా ఎస్సీ లను హేళన చేస్తూ మాట్లాడుతున్నారు. పదవులు పొందిన రాజకీయ పార్టీల అండదండలు మాకు ఉన్నాయంటూ మేము తలుచుకుంటే ఏమైనా చేయగలుగుతామని అంటూ ఇష్టం వచ్చినట్టుగా దళితులను నానా బూతులు తిడుతూ వారిని పై దాడి చేసినారు. గతంలో కూడా కౌన్సిలర్ భర్త అయినా దొంగరి శంకర్ దళిత మహిళ అయినా పంజా కల్పనను కులం పేరుతో దూషించడం జరిగినది. మళ్లీ అదే కుటుంబ సభ్యులు దళితులను చిన్నచూపు చూస్తూ వారిపై దాడి చేస్తూ కులం పేరుతో దూషిస్తూ జాతి తక్కువవాలని మాట్లాడుతూ మాదిగ లంజా కొడుకులని తిడుతూ వారిపై చేతికి అందిన ఆయుధాలతో దాడి చేస్తున్నారు. ఇలాంటి కుల వివక్ష చూపించే వ్యక్తులను భారత రాజ్యాంగం ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. మళ్లీ తిరిగి ఇలాంటి సంఘటనలు జరగడం ఆరోపిస్తూ ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాకుతో చేపలు పడుతూ ఒక వ్యక్తి మృతి

- మృతికి కారణమైన నిందుతుల అరెస్టు
- సీ ఐ సత్యనారాయణ



**తొర్రూర్ :** Cr.No. 283/2022 U/s 304 (II) IPC of PS Thorrur:

ఫిర్యాడిదారుని పేరు: బి.దినకరన్ , S/o బాబు, వయసు 22 సం , కులం:శక్రతీయ, R/o వినాయక స్ట్రీట్ ,కొలవత్తూర్, తిరుమలై,తమిళనాడు

**నిందుతుని వివరాలు :**

A 1 : సెట్టు దినేష్ S/o సెట్టు, వయసు 32సం లు. ,కులం:క్రతీయా R/o వినాయక స్ట్రీట్ ,కొలవత్తూర్, తిరుమలై,తమిళనాడు

A 2 : తునుగూరు ప్రవీణ్ S/o రవి,వయసు 22 సం.., లు కులం లంబడా R/o అవుసల తండా, బొమ్మకల్లు గ్రామము,
పెదవంగర్ మండలమ

నిందితుడు సెట్టు దినేష్ గత 6 సం,లుగా టిఎన్30 టి 8663 అను హార్వెస్టర్ ను మహబూబాబాద్ జిల్లా పెదవంగర్ మండలము బొమ్మకల్లు గ్రామము అవుసల తండా చెంధీన తునుగూరు రవి s/o హన్మంతు ను ఏజెంటుగా నియమించుకొని ఇక్కడ వరికోతలు హార్వెస్టర్ తో కోసేవాడు. ది.26.10.2022 రోజున నింధుతుని దినేష్ తో పాటు మృతుడు/ఎం.లోకేశ్ S/o మురుగన్, వయసు 27సం లు.. , R/o మత్తెయారు గ్రామము:సెంగేం,నచిపట్టు పోస్ట్,తిరుమన్నాయే జిల్లా తమిల్నాడు మరుయు క్లీనర్ బి.దినకరన్ , S/o బాబు, వయస్సు22 సం లు:శక్రతీయ, R/o వినాయక స్ట్రీట్ ,కొలవత్తూర్, తిరుమలై,తమిళనాడు వీరు ముగ్గురు అవుసల తండా రవి ఇంటివద్దకు వచ్చి వరి కోతలు హార్వెస్టర్ కోసేవారు మృతుడు/ లోకేశ్ ,రవి కొడుకైన ఏ2.తునుగూరు ప్రవీణ్ S /0 రవి,వ,22 yrs R/o అవుసల తండా బొమ్మకల్లు గ్రామము, పెదవంగర్ మండలమ వీరు వరికోతలు లేని రోజున వీరు ముగ్గురు హరిపిరాల చేరువు వాగుల వద్ద ప్రమాధము అని తెలిసి కూడా కరెంట్ వైర్ల సాయంతో రెండు ముర్లు సార్లు చేపలు పట్టుకొని తిన్నారు ధి:29.11.22 రోజున అంధజా సాయంత్రం 4 గంటలకు అదేవిధముగా కరెంట్ సహాయముతో చేపలు పడుతుండగా మృతుడు /లోకేశ కరెంట్ వైర్ల గుంజూతుండగా ప్రవీణ్ ఫ్యూజుల వద్ద వుండగా దినేశ్ వాగులో దిగి చేపలు పడుతుండగా కరెంట్ వైర్ల ను గుంజమని అనగా మృతుడు/లోకేశ్ గుంజుతుండాగా కరెంట్ వైర్ల పేలిపోయే వుండటం వలన మృతుడు/లొకేష్ కు కరెంట్ షాక్ కొట్టి చనిపోవడం జరిగింధి, ప్రమాదము అని తెలిసికూడ కరెంట్ వైర్ల సాయంతో చేపలు పటపట్టడానికి వెళ్ళి లొకేష్ మరణానికి కారణం ఐనా ఏ1. సెట్టు దినేష్ ఏ2. తునుగూరు ప్రవీణ్ అరెస్టు చేయడం జరిగింది

Y .సత్యనారాయణ
సి.ఐ ఆఫ్ పోలీసు తొర్రూర్.

# కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు..




- రైతు క్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం..
- రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం..
- జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై పోరుబాట..

ఈరోజు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డిసిసి అధ్యక్షులు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై,రైతు, భూమి, వ్యవసాయ సమస్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లక్కీ నేని సురేందర్ రావు
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడు భూముల బాధితులు, ధరణి పోర్టల్ బాధితులు, రుణమాఫీ జరగని రైతులు, రైతు బీమా, రైతుబంధు బాధితులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అందుకే రైతుల కోసం రైతు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. రైతు కోసం రైతు సంక్షేమం కోసం రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ ప్రకటించడం రైతులకు మేలు చేస్తుందని తెలియజేస్తున్నాము, కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక పథకాలు తీసుకొచ్చారని ఆరోపించారు.. రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా వందలాదిమంది నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.. కావున ఇప్పటికైనా పోడు భూముల రైతులు, ధరణి పోర్టల్ బాధితులు, రుణమాఫీ జరగని రైతులు, రైతు బీమా, రైతు బంధు బాధితులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి , జిల్లా డీసీసీ అధ్యక్షులు పోదెం వీరయ్య, ,ఇల్లందు నియోజకవర్గ నాయకులు భూక్యా దళ్ సింగ్ నాయక్,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ,అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ,ఏడవల్లి కృష్ణ , నాగసీతారాములు, బట్ట విజయ్ గాంధీ ,గురిజల గోపి ,ఏనుగుల అర్జున్ రావు ,అంతోటి పాల్ గారు ,అయిదు నియోజకవర్గ నాయకులు ,ఆయ మండలాల అధ్యక్షులు,యువజన అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మహిళలు, కార్యకర్తలు,అభిమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు....

## పత్తికుంట తూము వెంటనే తెరువాలి - పాలబిందెల శ్రీనివాస్ సీపీఐ మండల కార్యదర్శి.




**కుత్బుల్లాపూర్ :** బాచుపల్లి మండల పరిధిలోని పత్తికుంట తూము, పార్కులు,ప్రభుత్వ స్థలాల పై ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ ఏనుగుల నర్సింహారెడ్డికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈ. ఉమ మహేష్, సీపీఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పిర్యాదు చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఎక్కడ చూసినా ప్రభుత్వ స్థలాలు కబ్జాదారులు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు అని అన్నారు. బాచుపల్లి మండల పరిధిలోని పత్తికుంట తూముని ,అలుగును మూసివేసి కబ్జాలకు పాల్పడుతున్నారు అని ఆరోపించారు. అలాగే పత్తికుంట నుండి మేడికుంటకు ఓవర్ ఫ్లో వర్షపు నీటిని మేడికుంట వైపు పైపులైన్ ద్వారా మలించాలని డిమైండు చేశారు. దాని వర్షపు నీరు లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. అలాగే పార్కులు, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నారు అని అన్నారు. ఇదే విధంగా ప్రజా వెతిరేక విధానాలు అవలంబిస్తే పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వి.శ్రీనివాస్, సీపీఐ మాజీ వార్డు మెంబర్ డిలేశ్వర్ రావు, కె.మల్లయ్య, ఆశి.యాదయ్య, కె. శివ, తిరుమల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మృతిక నేల దినోత్సవ సందర్బంగా అవగాహన సదస్సు.

కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని తిమ్మానగర్ రైతు వేదిక నందు రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేల యొక్క ప్రాముఖ్యత ,నేల సంరక్షణ గురించి ఏ.ఈ.ఓ ప్రదీప్ రెడ్డి తెలియజేశారు.ప్రతి సంవత్సరం డిసెంబర్ 5 వ తేదీ న ప్రపంచ నేల దినోత్సవాన్ని జరుపుకుంటాంమనీ. మట్టి తో రైతులకు ఎక్కువ అనుసంధానం ఉన్నందున రైతులతో ఈ యొక్క సమావేశం ఏర్పాటు చేసాం అని తెలియజేసారు.మట్టి ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందని, నేల లో రసాయనక ఎరువులు కొంత తగ్గించి సేంద్రియ ఎరువుల మరియు జీవన ఎరువులు వాడి నేల యొక్క సారాన్ని కాపాడాలని తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో మండల పరిషద్ అధ్యక్షులు కవిత



– విజయ్,మండల రైతు బంధు సమితి అధ్యక్షులు దేవేందర్ రెడ్డి ,డీసీసీబీ డైరెక్టర్ మరియు ప్యాక్స్ ఛైర్మన్ సాయి రెడ్డి,సర్పంచ్ అనిత –పండరి గారు,ఏ.ఈ.ఓ ప్రదీప్ రెడ్డి ,గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో ప్రపంచ నేల దినోత్సవం



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా సోమవారం రోజు రోజు రైతువేదికలో మండల ఏఓ అబినాష్ వర్మ రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఏఓ. అబినాష్ వర్మ, జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్ ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ వారు నేల యొక్క సారాన్ని ఎలా పెంపొందించుకోవాలో జీవన ఎరువుల వాడకం ద్వారా నేల సారాన్ని ఎలా పెంచుకోవచ్చు అని వివరిస్తూ పచ్చి రొట్టె ఎరువుల వాడకం ద్వారా మరియు పప్పు దినుసుల పంటల మార్పిడి ద్వారా నేలస్వరం పెంచవచ్చు మరియు ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు. అదేవిధంగా చీడపీడల బెడద కూడా తగ్గుతుందని భూసార పరీక్ష ఫలితాల ఆధారిత కార్డు ద్వారా ఏ ఏ ఎరువుల ఎంత మోతాదులో వాడాలో తెలుస్తుంది. దీని ద్వారా అధిక మోతాదులో ఎరువుల వాడకం కూడా తగ్గుతుంది. తద్వారా నేలకు కుండా జీవన ఎరువుల వాడకం వలన మొక్కలకు పోషకాలను అందుబాటులోకి తెస్తుంది. మల్చింగ్ విధానం వాడకం వలన నేలలోని తేమను ఉంచే గుణం పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజ్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ చేవెళ్ల విఠల్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్ పాటిల్, ఏ ఈ ఓ మల్లేశం, అడివయ్య, గ్రామాల రైతుబంధు అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు రైతు మిత్రులు పాల్గొన్నారు.

## రోడ్డుపై కేజ్ వీల్ తో ట్రాక్టర్ నడపడం చట్ట రిత్యా నేరం - బాల్కొండ ఎస్సై కే.గోపి

బాల్కొండ మండల కేంద్రంతో పాటు మండలంలోని వన్నెల్ బి, బోదే పల్లి, కిసాన్ నగర్, బస్సాపూర్, జలాల్ పూర్, నాగ పూర్, ఇత్వార్ పేట్, చిట్టా పూర్ మరియు శ్రీరామ్ పూర్ గ్రామాలలోని ప్రధాన రోడ్లపై కేజ్ వీల్స్ తిరగడం నిషేధించడం జరిగిందని రైతులకు బాల్కొండ ఎస్సై కే.గోపి విజ్ఞప్తి చేశారు.రోడ్లపై కేజ్ వీల్ ను తిప్పడం చట్టరీత్యా నేరమని, నిబంధనలకు విరుద్ధంగా నడిపితే చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు

## రైతు సమస్యలను పరిష్కరించాలి కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్..



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై,రైతు, భూమి, వ్యవసాయ సమస్యలపై మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మాహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు..
ఈ సందర్భంగా డోర్నకల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ నిరసన అనంతరం పోడు భూముల బాధితులు, ధరణి పోర్టల్ బాధితులు, రుణమాఫీ జరగని రైతులు, రైతు బీమా, రైతుబంధు బాధితులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు డోర్నకల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## టీబీ రహిత దేశం మన సంకల్పం

**డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ఎండి యాకూబ్ పాషా**

**వరంగల్ :** యువత సన్మార్గంలో నడిచినప్పు డే ఉన్నత లక్ష్యాలు చేరుకోవచ్చని, దానికి తోడు మంచి అలవాట్ల తో ఆరోగ్యంవంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎండి యాకూబ్ పాషా తెలిపా రు.సోమవారం కాజీపేట ఫాతిమా నగర్ లోని సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రధానమంత్రి టీబి విముక్తి భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ హెచ్ ఓ ఎండి యాకుబ్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మత్తు పదార్థాలు, పొగాకు, డ్రగ్స్ వంటివి సేవించడం వల్ల అనేక రోగాల బారిన పడుతు న్నారని తెలిపారు. దానిలో భాగం గానే “టీబి” బారిన యుక్త వయసు ఉన్నవారి సంఖ్య ఎక్కువగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇలాంటి తరుణంలో సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ వారు స్వచ్ఛందంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయ డం చాలా సంతోషకరమైనవిషయం అన్నారు ఇందులో భాగంగానే టీబి పేషంట్లకు శక్తివంతమైన ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు టి బాలస్వామి రెడ్డి, కార్యదర్శి ప్రభాకర్, మరియు సొసైటీ సభ్యులందరికీ కృతజ్ఞత లు తెలిపారు. డిటిసి ఓ హిమబిం దు మాట్లాడుతూ ప్రధానమంత్రి టీబీ విముక్తి భారత్ అభియాన్ హనుమకొండ జిల్లా శాఖ పలు స్వచ్ఛంద సంస్థలతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషమని వ్యక్తం చేశారు. టీబీ పేషెంట్లకు కావలసిన ఆహార పదా ర్థాలు, మంచి శక్తినిచ్చే మందులు వారికి అందుబాటులో లభించే విధంగా మునుముందుజిల్లా వ్యాప్తంగా కార్యచరణ సిద్ధం చేస్తా మనిఈ సందర్భంగా ఆమె తెలిపా రు.కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడు తూ ఇటలీ వారి సహకారంతో నెలకొల్పిన ఈ సర్వ ప్రేమ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. ప్రతి పేదవాన్ని గుర్తించి తగినవా రిని ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండే విధంగా అందిస్తామనిఈ సందర్భం గా ఆయన తెలిపారు.ఈ కార్యక్ర మంలో వైస్ ప్రెసిడెంట్ సాధు సుం దర్, కనక స్వామి, చిన్నప్ప, ఎగ్జి క్యూటివ్ నెంబర్ సుగుణ రాణి, జ్యోతి రెడ్డితదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com